క్లుప్తంగా

## నిత్యావసర సరుకుల వితరణ



**ఆత్మకూరు:** పట్టణంలోని హిల్‌రోడ్డు కాలనీకి చెందిన అల్లాభక్షు కుటుంబానికి పట్టణానికి చెందిన డాక్టర్ జే ప్రణీత్ శుక్రవారం నిత్యావసర సరుకులు వితరణ చేశారు. అల్లాభక్షు కేన్సర్‌తో ఇంటికే పరిమితమవడంతో కుటుంబం ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో నిత్యావసర సరుకులు అందజేసినట్లు ఆయన తెలిపారు. డాక్టర్ కుమార్, అంగన్‌వాడీ కార్యకర్త రమణమ్మ పాల్గొన్నారు.

## ఘనంగా త్యాగరాజస్వామి ఆరాధన



**ఆత్మకూరు:** పట్టణంలోని భారతి సంగీత నృత్య విద్యాలయంలో త్యాగరాజస్వామి ఆరాధనను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. త్యాగరాజస్వామి, సరస్వతిదేవి చిత్రపటాలకు పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. అనంతరం సంగీత విభావరి నిర్వహించారు. చిన్నారులు త్యాగరాజ సంకీర్తనలు ఆలపించారు. సంగీత ఉపాధ్యాయులు హైందవికుమారి, కే వినీసాను సన్మానించారు. అపర్ణ చక్రవర్తి, నాగనందిత, వెంకటేశ్వర్లు, చిన్నారులు ఆరాధ్య, రూప, అక్షయ, తనిషిత, తదితరులు పాల్గొన్నారు.

## మర్యాదపూర్వకంగా..



**ఆత్మకూరు:** ఆత్మకూరు డీఎస్పీ ఎస్ కోటారెడ్డిని ఎంపీపీ కేతా వేణుగోపాల్‌రెడ్డి, జెడ్పీటీసీ ప్రసన్న లక్ష్మి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. డీఎస్పీకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. వారి వెంట పెమ్మసాని శ్రీనివాసులు నాయుడు, తదితరులు ఉన్నారు.

## వైఎస్సార్ బీమా చెక్కు అందజేత



**దుత్తలూరు:** మండలంలోని ఎట్టిపాశేనికి చెందిన కర్రా నాగరాజు ఇటీవల మృతి చెందగా కుటుంబ సభ్యులకు వైఎస్సార్ బీమా తక్షణ సాయం కింద రూ.10 వేలు నగదు చెక్కు మంజూరైంది. ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖరరెడ్డి ఆదేశాల మేరకు నాగరాజు భార్య కొండమ్మకు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ వాసిపల్లి వెంకటేశ్వరరెడ్డి శుక్రవారం నగదు చెక్కు అందజేశారు. ఎంపీటీసీ వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి నరసింహారెడ్డి, నాయకులు మద్దిరెడ్డి వెంకటసుబ్బరామిరెడ్డి, వెంకయ్య, లక్ష్మి పాల్గొన్నారు.

## సంపద తయారీ కేంద్రం పరిశీలన



**ఆత్మకూరురూరల్:** కరటంపాడులోని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని జిల్లా అధికారులు మోడల్ ట్రైనింగ్ సెంటర్‌గా గుర్తించారని ఎంపీపీ కేతా వేణుగోపాల్‌రెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాసులు తెలిపారు. కరటంపాడులోని సంపద తయారీ కేంద్రాన్ని ప్రజాప్రతినిధులు వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి శుక్రవారం వారు సందర్శించారు. కేంద్రంలో 15వ ఆర్థిక సంఘం నిధుల రూ.2 లక్షలతో నిర్మించిన నాడెప్ తొట్టెలను పరిశీలించారు. కేంద్రాన్ని మరింతగా అభివృద్ధి చేసేందుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని పంచాయతీ కార్యదర్శి రేవూరు అంకయ్యకు సూచించారు. ఆరవీడు, బోయలచిరివెళ్ల సర్పంచ్‌లు సూరం ప్రసాద్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ సభ్యులు ఖాసింషా, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్, వైఎస్సార్‌సీపీ నాయకులు పెమ్మసాని శ్రీనివాసులు నాయుడు, వల్లభనేని రాజేంద్రనాయుడు, రఫీ, రమేష్‌నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు సతీష్‌రెడ్డి రాక

**ఆత్మకూరురూరల్:** కేంద్ర రక్షణ శాఖ సలహాదారులు డాక్టర్ గుండ్రా సతీష్‌రెడ్డి తన స్వగ్రామమైన మహిమలూరుకు శనివారం విచ్చేయనున్నట్లు డీఆర్డీఓ ఉద్యోగులు శుక్రవారం తెలిపారు. మహిమలూరులో డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన చేయడంతో పాటు పలు ప్రైవేట్ కార్యక్రమాల్లో పాల్గొంటారని వివరించారు. ఆయనతో పాటు పలు శాఖల ఉన్నతాధికారులు రానున్నారని తెలిపారు.

## క్యాలెండర్ల ఆవిష్కరణ

**ఆత్మకూరు:** ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డైరీ, క్యాలెండర్లను ఆ సంఘ నాయకులు శుక్రవారం ఆవిష్కరించారు. అనంతరం ఆర్డీఓ సాధు కరుణకుమారి, కమిషనర్ రమేష్‌బాబు, తహసీల్దార్ లక్ష్మీనరసింహం, విద్యుత్ డీఈఈ జనార్దన్, తదితరులకు అందజేశారు. నాయకులు గంటా లక్ష్మీపతి, ఎల్ కృష్ణప్రసాద్, సుబ్బారెడ్డి, వెంకట్రామిరెడ్డి, కృష్ణమోహన్, తదితరులు పాల్గొన్నారు.

# రంగవల్లులు సంస్కృతికి ప్రతీకలు



రంగవల్లులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సతీమణి ఆదిలక్ష్మి



బహుమతులు ప్రదానం చేస్తున్న ఎమ్మెల్యే రామిరెడ్డి, నుడా చైర్మన్ ముక్కాల

**కావలి రూరల్:** రంగవల్లులు సంస్కృతికి ప్రతీకలని ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని రైల్వేరోడ్డులోని ది కారోనేషన్ రీడింగ్ రూం ప్రాంగణంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవి వనిత లెజెండ్ సహకారంతో సంక్రాంతి ముగ్గుల పోటీలను శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, ఆదిలక్ష్మి దంపతులు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ గతంలో సంక్రాంతి పండుగను ఎంతో సంప్రదాయబద్ధంగా జరుపుకొనేవారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో గంగిరెద్దులు, హరిదాసులు, కొత్త అల్లుళ్ల తో సందడి వాతావరణం ఉండేదన్నారు. ప్రస్తుత తరానికి సంక్రాంతి పండగ విశిష్టత తెలిపేందుకు ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గెలుపోటములు సహజమని సరదాగా అందరితో ఆటపాటలతో గడిపేందుకు రంగవల్లుల పోటీలు వేదికగా నిలుస్తాయన్నారు. అనంతరం ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో నుడా చైర్మన్ ముక్కాల ద్వారకానాథ్, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు మన్నెమాల సుకుమార్‌రెడ్డి, నాయకులు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, ఆర్యవైశ్య సంఘ నాయకులు శ్రీరాంమాల్యాద్రి, కనుమర్లపూడి వెంకట నారాయణ, తిరువీధి ప్రసాద్, అమరా వేదగిరి గుప్తా, పానుగోటి అనూరాధ, తదితరులు పాల్గొన్నారు.

### యువత క్రీడల్లో రాణించాలి

**కావలి రూరల్:** యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి కావలి నియోజకవర్గానికి మంచిపేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అన్నారు. సంక్రాంతి సందర్భంగా పట్టణంలోని వెంగాయగారిపాళెంలో నిర్వహిస్తున్న టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్‌ను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలు శారీక, మానసికోల్లాసానికి ఎంతో దోహదపడుతాయన్నారు. క్రీడల్లో రాణించడం ద్వారా ఉద్యోగావకాశాలు పొందవచ్చని తెలిపారు. సంక్రాంతి సందర్భంగా యువత పెడదారి పట్టకుండా క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం యువకులతో కలిసి క్రికెట్ ఆడి వారిని ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు జనిగర్ల మహేంద్రయాదవ్, యువ నాయకులు ఈతముక్కల చంద్రశేఖర్‌రెడ్డి, నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

### ఉత్సాహభరితంగా జగనన్న క్రికెట్‌పోటీలు

పట్టణంలోని తుమ్మలపెంటరోడ్డు జెడ్పీ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో వైఎస్ జగనన్న క్రికెట్ టోర్నమెంట్ పోటీలు ఉత్సాహభరితంగా సాగుతున్నాయి. అందులో భాగంగా శుక్రవారం జరిగిన తొలిమ్యాచ్‌లో టాప్‌గన్ లెవెన్స్‌పై యూవీ లెవెన్స్ 110 పరుగుల తేడాతో విజయం సాధించింది. 58 పరుగులు, 2 వికెట్లు సాధించిన దర్గాబాబుకు మ్యాన్‌ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది. రెండో మ్యాచ్‌లో మహి లెవెన్స్‌పై టిల్లు లెవెన్స్ జట్టు విజయం సాధించింది. ఉత్తమ ప్రదర్శన కనబర్చిన ప్రేమ్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది. మూడో మ్యాచ్‌లో ఇన్‌స్పైర్ లెవెన్స్‌పై డీబీఎస్ లెవెన్స్ జట్టు విజయం సాధించింది. నవీన్‌కు మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్ లభించింది.

### డీవైఎఫ్‌ఐ సంక్రాంతి క్రీడా పోటీలు ప్రారంభం

**ఆత్మకూరు:** పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో డీవైఎఫ్‌ఐ ఆధ్వర్యంలో సంక్రాంతి క్రీడా పోటీలను శుక్రవారం ప్రారంభించారు. సీపీఎం, డీవైఎఫ్‌ఐ నాయకులు క్రీడాపోటీలను ప్రారంభించి మాట్లాడారు. సంక్రాంతి సెలవుల్లో యువత పెడదోవ పట్టకుండా ఏటా డీవైఎఫ్‌ఐ ఆధ్వర్యంలో సంక్రాంతి క్రీడా పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు. సీపీఎం నాయకులు డేవిడ్‌రాజు, ఎస్‌కే సందానీ, డీవైఎఫ్‌ఐ నాయకులు ఎన్ శ్రీనివాసులు, కె సురేష్, సీఐటీయూ నాయకులు హజరత్తయ్య, మహేష్, సాధిక్‌హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూరు: క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న దృశ్యం



క్రికెట్ పోటీలు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రామిరెడ్డి



కావలిరూరల్: జగనన్న క్రికెట్ పోటీల్లో ..

# పంచముఖ శక్తి గణపతికి విశేష పూజలు

**మర్రిపాడు:** డీసీపల్లిలో నూతనంగా నిర్మించిన పంచముఖ శక్తి గణపతి దేవస్థానంలో జరుగుతున్న మండల పూజలు శుక్రవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా ఆలయ అర్చకుడు కనుమర్ల సత్యనారాయణశర్మ ఆధ్వర్యంలో విశేషాభిషేకాలు, పూజలు, శాంతి హోమాలు నిర్వహించారు. ఉభయకర్తలుగా ఆత్మకూరు ఇరిగేషన్ ఈఈ రాపూరు వెంకటేశ్వర్లు, సురేఖ దంపతులు వ్యవహరించారు. గ్రామానికి చెందిన విద్యాసాగర్, శ్రీనివాసులరెడ్డి, మస్తాన్‌రెడ్డి, విజయభాస్కర్, చిన్నమాల్యాద్రిరెడ్డి అన్నదానం చేశారు.



హోమం నిర్వహిస్తున్న భక్తులు

# వైద్యరంగంలో ధ్రువతార డాక్టర్ యల్లాప్రగడ

**కావలి రూరల్ :** వైద్యరంగంలో ఎన్నో అద్భుత ఔషధాలను కనుగొని డాక్టర్ యల్లాప్రగడ సుబ్బారావు ధ్రువతారగా నిలిచారని పీహెచ్‌సీ వైద్యుడు మేఘనాథ్‌చౌదరి పేర్కొన్నారు. పట్టణంలోని రాజీవ్‌నగర్ పీహెచ్‌సీలో డాక్టర్ రామ్‌సెంటర్ విశ్వోదయ ఆధ్వర్యంలో డాక్టర్ యల్లాప్రగడ సుబ్బారావు జయంతిని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టెట్రాసైక్లిన్, హెట్రాజాన్, ఫోలిక్ ఆమ్లం, విటమిన్ బీ, తదితరాలను ప్రపంచానికి అందించిన మహోన్నతమైన వ్యక్తి డాక్టర్ యల్లాప్రగడ అని కొనియాడారు. డాక్టర్ రామ్‌సెంటర్ చైర్మన్ డీ మనోహన్‌రెడ్డి, డైరెక్టర్ తాతిరెడ్డి, సామాజిక కార్యకర్త మాలకొండారెడ్డి, సీఓ సునీత, తదితరులు పాల్గొన్నారు.



డాక్టర్ యల్లాప్రగడ చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

# అసైన్‌మెంట్ భూములకు పట్టాలు

**జలదంకి:** మండలంలోని అసైన్‌మెంట్ భూములకు పట్టాలు మంజూరు చేస్తున్నామని తహసీల్దార్ సీహెచ్ పద్మావతి తెలిపారు. మండలంలోని అన్నవరం సచివాలయంలో అసైన్‌మెంట్ భూముల రైతులతో గ్రామసభను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ గ్రామంలోని అసైన్‌మెంట్ భూముల జాబితాను తయారు చేశామన్నారు. భూములు ఉన్నవారు అర్హులైతే వారికి ప్రభుత్వం తరుపున పట్టాలు మంజూరు చేస్తామన్నారు. వైస్‌ఎంపీపీ పాలవల్లి మాలకొండారెడ్డి మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అసైన్‌మెంట్ భూముల రైతులకు అండగా నిలిచి పట్టాలు అందజేస్తున్నట్లు తెలిపారు. ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి సూచనల మేరకు అసైన్‌మెంట్ భూముల రైతులకు మేలు చేస్తున్నట్లు వివరించారు. సర్పంచ్ గుమ్మడి మార్తమ్మ, ఎంపీటీసీ సభ్యుడు కోర్సిపాటి మాధవరెడ్డి, మాజీ సర్పంచ్ దేవదాస్, వైఎస్సార్‌సీపీ నాయకుడు రమేష్, వీఆర్వో శివకుమార్, పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



గ్రామసభలో మాట్లాడుతున్న తహసీల్దార్ పద్మావతి

# సారా రహిత గ్రామంగా మూర్తిరాజుపురం

**అల్లూరు:** మండలంలోని మూర్తిరాజుపురం గ్రామాన్ని సారా రహితంగా ప్రకటించినట్లు కోవూరు సెబ్ సీఐ నరహరిరావు తెలిపారు. మూర్తిరాజుపురంలో మాదక ద్రవ్యాల నిరోధంపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో గ్రామంలో సారా తయారు చేస్తున్న వారిని పట్టుకుని కేసులు నమోదు చేశామని తెలిపారు. ఆ తర్వాత వారు సారా తయారీని నిలిపివేసి జీవనోపాధి వృత్తులు సాగిస్తున్నారన్నారు. గత మే నెల నుంచి గ్రామంలో మాదక ద్రవ్యాల తయారీ జరగడంలేదని, క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టిన తరువాత సారారహిత గ్రామంగా ప్రకటిస్తున్నామన్నారు. పండగ సమయంలో ఎవరైనా మాదకద్రవ్యాల తయారీకి పాల్పడినట్టు తమ దృష్టికి వస్తే వెంటనే పీడీ యాక్ట్ ప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సెబ్ ఎస్సైలు టీ శ్రీనివాసులు, డీ శ్రీధర్, సిబ్బంది పాల్గొన్నారు.



గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న సెబ్ సీఐ నరహరిరావు

## ఘనంగా మన్నెమాల జన్మదిన వేడుకలు

**కావలి:** సీనియర్ వైఎస్సార్‌సీపీ నాయకుడు మన్నెమాల సుకుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలను అభిమానులు, కార్యకర్తలు గురువారం అర్ధరాత్రి ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని నివాసం వద్ద ప్రత్యేకంగా తయారు చేయించిన కేక్‌ను సుకుమార్‌రెడ్డితో కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతిఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. తనకు రాజకీయంగా ఉన్నత స్థాయి కల్పించిన ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. భగవంతుడి దయతో ఇంత మంది అభిమానులు లభించడం తన అదృష్టమన్నారు. ఏ స్థాయికి ఎదిగినా, ఎక్కడ ఉన్నా మీలో ఒకడిగా ఉంటానని తెలిపారు.

## రేపు రక్తదాన శిబిరం

**ఉదయగిరి:** సంక్రాంతి పర్వదినం సందర్భంగా మండలంలోని అప్పసముద్రంలో నెల్లూరు రెడ్‌క్రాస్ సహకారంతో ఆదివారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు శుక్రవారం తెలిపారు. యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని కోరారు.

## ఆర్టీసీ సర్వీసులు రద్దు

**ఉదయగిరి:** సంక్రాంతి పర్వదినం సందర్భంగా ఉదయగిరి ఆర్టీసీ డిపో పరిధిలో శని, ఆదివారాల్లో పలు మార్గాల్లోని బస్సు సర్వీసులను తాత్కాలికంగా రద్దు చేసినట్లు డిపో మేనేజర్ శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయగిరి నుంచి వింజమూరు, అనంతసాగరం మీదుగా తిరుపతి, గువ్వాడి మీదుగా విజయవాడ, వింజమూరు మీదుగా చెన్నై వెళ్లే సర్వీసులను రద్దు చేసినట్లు తెలిపారు. నెల్లూరు, కావలి మార్గాల్లో తిరిగే సర్వీసులను సైతం తగ్గిస్తున్నట్లు చెప్పారు. ఈ విషయాన్ని ప్రయాణికులు గమనించి సహకరించాలని కోరారు.

## జూదరుల అరెస్ట్

**సోమశిల:** అనంతసాగరం శివారు ప్రాంతంలో నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై ఎస్సై సంతోష్‌కుమార్‌రెడ్డి శుక్రవారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 9 మంది జూదరులను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.

## ముగ్గుల పోటీలు

**అల్లూరు:** మండలంలోని ఇస్కపల్లిలో బీఎమ్మార్ చారిటబుల్ ట్రస్ట్, బీఎమ్మార్ యూత్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజయవాడకు చెందిన డాక్టర్ సింధూలక్ష్మి ముఖ్యఅతిథిగా హాజరై ఉత్తమ ముగ్గులను ఎంపిక చేశారు. విజేతలకు భోగి పండగ రోజున ఎంపీ బీద మస్తాన్‌రావు చేతుల మీదుగా బహుమతులు పంపిణీ చేయనున్నట్లు బీఎమ్మార్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు తెలిపారు. బీఎమ్మార్ యూత్ నిర్వాహకుడు బీద చైతన్య, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

# సచివాలయ సిబ్బందికి దుస్తుల పంపిణీ

**మర్రిపాడు:** సంక్రాంతిని పురస్కరించుకుని చిలకపాడు సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, గ్రీన్‌అంబాసిడర్లకు సర్పంచ్ సిద్దంరెడ్డి రమామోహన్‌రెడ్డి దుస్తులు, స్వీట్లను శుక్రవారం పంపిణీ చేశారు. సంక్రాంతి పర్వదినాన్ని అందరూ సుఖసంతోషాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఎంపీడీఓ నాగమణి, తహసీల్దార్ హేమంత్‌కుమార్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బొర్రా సుబ్బిరెడ్డి, ఆర్‌ఐ సురేంద్ర, వైఎస్సార్‌సీపీ నాయకులు మోహన్‌రెడ్డి, రవికుమార్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు నాయుడు హజరత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు



ప్రమాదంలో గాయపడిన శ్రీనివాసులు

**ఉదయగిరి:** మండలంలోని మాసాయిపేట సమీపంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. వివరాలు..వరికుంటపాడుకు చెందిన శ్రీనివాసులు సంక్రాంతికి తన భార్య స్వగ్రామమైన సున్నంవారిచింతల వచ్చాడు. పని నిమిత్తం మోటార్‌సైకిల్‌పై ఉదయగిరికి వెళుతుండగా మాసాయిపేట సమీపంలో వాహనం అదుపుతప్పడంతో తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు గమనించి 108కు సమాచారం అందించగా చికిత్స నిమిత్తం ఉదయగిరి వైద్యశాలకు తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం ఆత్మకూరు తరలించారు. ఏఎస్సై శ్రీనివాసులు వైద్యశాలకు వెళ్లి వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## ఎస్సై బాధ్యతల స్వీకరణ



**మర్రిపాడు:** మండల ఎస్సైగా విశ్వనాథరెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చూస్తామన్నారు. శాంతిభద్రతలకు ప్రతిఒక్కరూ సహకరించాలని కోరారు.

## వలంటీర్లు బాధ్యతగా పనిచేయాలి

**ఆత్మకూరురూరల్:** వలంటీర్లు బాధ్యతగా పనిచేయాలని ఎంపీడీఓ శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం ఆయన తన కార్యాలయంలో అప్పారావుపాళెం, బండారుపల్లి, వలంటీర్లతో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులకు అందజేసి వారి మన్ననలు పొందాలన్నారు. ఈ నెల 19న వెంకటాచలంలోని యువజన కేంద్రంలో ఆపదమిత్ర శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నారన్నారు. తొలి విడతగా అప్పారావుపాళెం, బండారుపల్లి వలంటీర్లు పాల్గొనాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శులు నరసింహులు, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు సిబ్బందికి ఎస్పీ రివార్డులు

**కావలి:** అల్లూరు మండలం వెలిచెర్లలో జరిగిన కోవూరు రమణయ్య హత్య కేసును పకడ్బందీగా దర్యాప్తు చేసి సాక్షాధారాలను కోర్టుకు సమర్పించి 9 మంది నిందితులకు జీవితఖైదు పడేలా చేసిన పోలీసు సిబ్బందికి ఎస్పీ విజయారావు శుక్రవారం రివార్డులు ప్రకటించారు. 2013 డిసెంబర్ 30న వెలిచెర్లకు చెందిన కోవూరు రమణయ్యను అదే గ్రామానికి చెందిన పది మంది స్థానిక వివాదాల నేపథ్యంలో దారుణంగా హత్య చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన అప్పటి ఎస్సై కే విజయ్‌కుమార్, కేసు పర్యవేక్షించిన సీఐలు మాణిక్యాలరావు, అశోక్‌వర్ధన్ పక్కాగా సాక్షాధారాలు సేకరించి కోర్టుకు సమర్పించారు. దీంతో గూడూరు 7వ ఏడీజే కోర్టు నిందితులకు జీవితఖైదు ఖరారు చేసింది. నిందితుల్లో ఏ1 కలిచేటి రమేష్ దావీదు రెండేళ్ల క్రితమే మృతి చెందగా, మిగిలిన తొమ్మిది మందికి జీవితఖైదుతో పాటు రూ.12వేలు జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పుచెప్పారు. శిక్షపడిన వారిలో వెందోటి మహేష్, కలిచేటి రామకృష్ణ, గంటా సుధాకర్, శీలం రాఘవులు, పాడేటి సుధీర్, కలిచేటి రమణయ్య, కలిచేటి రవి, పాడేటి విజయ్‌కుమార్, సైలం కిరణ్‌కుమార్ ఉన్నారు. నిందితులకు శిక్ష పడేలా కృషి చేసిన ఎస్సై విజయ్‌కుమార్, సీఐలు మాణిక్యాలరావు, అశోక్‌వర్ధన్, కోర్టు మానిటరింగ్ సిబ్బందికి రివార్డులు ప్రకటించి ఎస్పీ అభినందించారు. అదే విధంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను కూడా అభినందించారు.

# ఘనంగా ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి జన్మదిన వేడుకలు



ఆత్మకూరు: బస్టాండ్ సెంటర్ వద్ద భారీ కేక్ కట్ చేస్తున్న పార్టీ నాయకులు



చేజర్లలో..



మర్రిపాడు:ఎమ్మెల్యే భారీ కటౌట్ ఏర్పాటు చేసి కేక్ కట్ చేస్తున్న నాయకులు

**ఆత్మకూరు:** ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి జన్మదిన వేడుకలను వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆలయాలు, చర్చిలు, దర్గాల్లో సర్వమత ప్రార్థనలు నిర్వహించారు. ఉదయం పట్టణంలోని ఎంజీఆర్ కార్యాలయంలో నాయకులు కేక్ కట్ చేశారు. అనంతరం వెంకట్రావుపల్లి గిరిజనకాలనీలో నాయకుడు బాలఅంకయ్య దుప్పట్లు పంపిణీ చేశారు. సాయంత్రం మున్సిపల్ బస్టాండ్ సమీపంలోని సచివాలయం వద్ద పట్టణ కన్వీనర్ అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ శ్రావణ్‌కుమార్, సొసైటీ అధ్యక్షుడు నాగులపాటి ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. జెడ్పీటీసీ ప్రసన్నలక్ష్మి, మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ చేతుల మీదుగా 50 కేజీల కేక్ కట్ చేయించారు. ఎంపీపీ కేతా వేణుగోపాల్‌రెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ షేక్ సర్దార్, నాయకులు ఐవీ రమణారెడ్డి, సుదర్శన్‌రెడ్డి, పెమ్మసాని శ్రీనివాసులు నాయుడు, నోటి వినయ్‌కుమార్‌రెడ్డి, జయపాల్ రెడ్డి, మునిరెడ్డి, రహీం, సయ్యద్‌జమీర్, కలాం, జమ్రు, కొప్పోలు వెంకటేశ్వర్లు, నందవరం ప్రతాప్, గడ్డం శ్రీనివాసులురెడ్డి, చిన్నపరెడ్డి, పలువురు కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

- మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ వెంకటరమణమ్మ కమిషనర్ ఎం రమేష్ బాబుతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.

**ఆత్మకూరురూరల్:** మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కేతా వేణుగోపాల్‌రెడ్డి, జెడ్పీటీసీ పెమ్మసాని ప్రసన్నలక్ష్మి, తదితరులు కేక్ కట్ చేసి పంచారు. డీఎల్‌డీఓ రమణయ్య, ఎంపీడీఓ శ్రీనివాసులు, నాయకులు కొప్పోలు చిన్నపరెడ్డి, కోర్సిపాటి హరికిషోర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

**అనుమసముద్రంపేట:** ఏఎస్‌పేటలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పందిళ్లల్లి సుబ్బారెడ్డి, సీనియర్ నాయకుడు పులిమి వెంకటరమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో 50 కిలోల కేక్ కట్ చేశారు. తొలుత వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సర్పంచ్ హజరత్తమ్మ, నాయకులు బోయళ్ల చెంచురెడ్డి, మాల్యాద్రి నాయుడు, తిరుపతిరెడ్డి, కొండారెడ్డి, కొల్లా వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

**చేజర్ల:** మండల కేంద్రమైన చేజర్లలో వైఎస్సార్‌సీపీ నాయకులు భారీ కేక్ కట్ చేశారు. అనంతరం హజరత్‌ఖాదర్‌వలీ దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చేజర్ల పీహెచ్‌సీలో రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. పార్టీ మండల కన్వీనర్ తూమాటి విజయభాస్కర్‌రెడ్డి, జెడ్పీటీసీ పీర్ల పార్థసారథి, నాయకులు మోదేపల్లి పెంచలనాయుడు, బోయిళ్ల మాలకొండారెడ్డి, రఘురామ్‌రెడ్డి, బషీర్, వెంకటరత్నం నాయుడు, రాంబాబు, సర్పంచ్‌లు ఆవుల వెంకటేశ్వర్లు, వరప్రసాద్, సుందరరామిరెడ్డి, ఉడత పుల్లయ్య, సుధీర్, రత్నారెడ్డి పాల్గొన్నారు.

**మర్రిపాడు:** మండల కేంద్రమైన మర్రిపాడులో దుగ్గిరెడ్డి కృష్ణప్రసాద్‌రెడ్డి నేతృత్వంలో ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి 40 అడుగుల భారీ కటౌట్‌ను ఏర్పాటు చేశారు. అనంతరం 50 కిలోల భారీ కేక్ కట్‌చేశారు. తొలుత స్థానిక ఆంజనేయస్వామి ఆలయంలో ఎమ్మెల్యే పేరుపై ప్రత్యేక పూజలు నిర్వహించారు. పార్టీ మండల కన్వీనర్ బొర్రా సుబ్బిరెడ్డి, నాయకులు గంగవరపు శ్రీనివాసులునాయుడు, కృష్ణప్రసాద్‌రెడ్డి, కోనంకి శ్రీనివాసులునాయుడు, కన్నపరెడ్డి అమర్‌నాథ్‌రెడ్డి, చెన్ను శ్రీధర్‌రెడ్డి, మాధవరెడ్డి, మోహన్‌రెడ్డి, కాశిరెడ్డి, హజరత్‌రెడ్డి, నరసింహారావు, రమేష్, వెంకటేశ్వర్లు, బూదవాడ సొసైటీ చైర్మన్ నారపరెడ్డి సుబ్బారెడ్డి, బొర్రా వెంకటేశ్వరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

- చిలకపాడులో సర్పంచ్ సిద్దంరెడ్డి రమామోహన్ రెడ్డి, చిన్నమాచనూరులో సర్పంచ్ నరసింహారావు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. నాయకులు సిద్దంరెడ్డి మోహన్‌రెడ్డి, రవికుమార్‌రెడ్డి, రమణారెడ్డి, శ్రీనివాసులరెడ్డి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

**సంగం:** మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పులగం శంకర్‌రెడ్డి, సీనియర్ నాయకుడు కంటాబత్తిన రఘునాథరెడ్డి, జెడ్పీటీసీ రావుల లక్ష్మి, కోటు కరుణాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. సంగం బస్టాండ్ సెంటర్‌లో సీనియర్ నాయకుడు కర్నాటి రవీంద్రరెడ్డి భారీ కేక్ కట్ చేశారు. అనంతరం పీహెచ్‌సీలోని రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. పీఏసీఎస్ అధ్యక్షుడు పందిళ్లపల్లి శివకుమార్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ సభ్యులు దేవసహాయం, ఎంపీటీసీ ముడి మల్లికార్జునరెడ్డి, నాయకులు గుండాల బాలచంద్రారెడ్డి, దగుమాటి మధుసూదన్‌రెడ్డి, సూరి మదన్‌మోహన్‌రెడ్డి, కరిముల్లా, శ్రీనివాసులరెడ్డి, మాగం గిరి, ముతహర్, ఫణికుమార్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, శ్రీనివాసులరెడ్డి, జనార్దన్‌రెడ్డి, సర్పంచ్‌లు చందు, ప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.



అనంతసాగరంలో..



ఏఎస్‌పేటలో..



సంగంలో..

**సోమశిల:** అనంతసాగరంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు బట్రెడ్డి జనార్దన్‌రెడ్డి, అల్లంపాటి సుధాకర్‌రెడ్డి, సర్పంచ్ బొర్రా శోభ భారీ కేక్ కట్ చేశారు. అగ్రహారం సచివాలయంలో బూత్ కమిటీ మేనేజర్ అక్కలరెడ్డి అంకిరెడ్డి ఆధ్వర్యంలో సర్పంచ్ కారుదుంపల లక్ష్మీదేవి, వైఎస్సార్‌సీపీ నాయకులు కేక్ కట్ చేశారు.